# ఏమిజన్మం ఏమిజీవనమురా

యాత్రా స్పెషల్ టికెట్టుకొని నిరంజన్ తన జీవన సహచరిని బలవంతంగా బస్‌లోకి నెట్టి తలుపూమూశాడు, కండక్టరు తలుపుదగ్గరకి రాగానే చెప్పాడు,

అమ్మగారి సీటు నంబరు చూపించి కూచోబెట్టు లేకపోతే దిగివచ్చేస్తుంది. మావాళ్ళు, దాయాదులే అనుకో. వచ్చేస్తున్నారు, వాళ్ళ ఆచారాలువేరు అమ్మగారి అలవాట్లువేరూ. వుల్లి.వెల్లుల్లీ, యింగువా వాడుతుందీమె స్నానమాడి వంట జేయదు, వంటజేసి స్నానం చేస్తుంది. ఆమెకిక్కడ స్థానబలిమిలేదు నేను మంచి వాడిని గనక, ఆమెపాలనా పోషణా చూస్తూ ఆమెపిల్లన్ని చదివిస్తున్నాను ఆమెపిల్లలు అరకులోయ వినోదయాత్రకెళ్ళారు వాళ్ల టీచర్లు వాళ్ళని అటునించి అటు వింధ్య పర్వతాలవరకు లాక్కెళ్తారు. తర్వాతక్కడెక్కడో బ్లో అవుట్ చూపిస్తారుట వాళ్లు తిరిగి వచ్చేప్పటికి మ వాళ్లు వచ్చినపని ముగించుకుని వెళ్ళిపోతారు,

అమ్మగారికి నచ్చ చెప్పి బయలుదేరదీసేప్పటికి నా తాతలు దిగొచ్చారు" పుణ్యం వద్దు ముఖం మొత్తుతుంది. దారిద్ర్యము కష్టాలే రంజుగా ఉంటాయి మెదడుకుమేత పని చేయాలనేయావా ఉంటాయి అని వితండవాదం చేస్తుంది, అని తనగోడు చెప్పుకున్నాడు.

కండక్టర్ పేరు పాలకడలిరావు, సింపతీ చూపిస్తు తల వూపుతూ వినినవ్వాడు అలాగేసార్. మీరింతగా చెసా లా నాభార్యను ముసలి అత్తమామల్ని చూడాలే వారు లేవలేరు అని నచ్చజెప్పి ఆపేప్పటికి నా హితమారింది మాది లౌమేరేజు

సుమండి అని తన సొద టూకీగా పూర్తి చేశాడు రోజూయాత్ర చేస్తానంటుంది ఎక్కడెక్కటి పుణ్యంచాలదు. అన పెళ్లాం చాదస్తం ముగించాడు

నయమే నువ్వు యేదో ఒక మారేజ్ వెలిగించావు నాకదీ లేదు నేను నేలది తీసి నెత్తికి రాచుకున్న బ్రదర్. శివుని నెత్తిన గంగయెక్కినట్లు యెక్కింది. పిల్లపిచ్చికలు గూడా చేరినై గూట్లోకి. నేను నావాళ్ళను చూసుకోవద్ద యేప్రమాణాలు చేయకపోయినా, యీమెకోసం నావాళ్ళను తరిమేయునా. వదులుకో వాలా? కుక్కతోకపట్టుకుని గోదావరీ దిగలమా? అని వ్యథవెలిగక్కాడు కళ్లుతడి అయినై.

టైమైందిసార్ కళ్లుతుడుకోండి, నిశ్చింతగా యింటి కెళ్లండిసార్! మేడమ్‌ని నేను దిగనీయను కనిబెట్టివుంటా బైబై. అని చెయ్యివూపాడు పాలకడవిరావు బస్‌కదిలి పోయింది,

హమ్మయ్య! పిచ్చికలింటోలేవు. వుంటే నావాళ్లను వేధించినా, యెదిరించినా భరించలేను పప్పీలలాగా, తోకా డిస్తూ పాదాలునాకటం రాదైపాయె, ఒకటే యెగురుడు. ఇంటి కప్పెగిరిపోయేట్టు అరవటం కలబడికొట్టుకోటం అని గుండెల మీద రాచుకుంటూ నిరంజన్ యింటిముఖం పట్టాడు,

బస్ దూసుకుపోతున్నది, మలుపు వచ్చినప్పుడు కారు హారన్ వింటూ సుందర ప్రకృతి దృశ్యాలు చూస్తున్నది చండీ రాణి ఆపేరు నిరంజనే పెట్టాడు, అన్నిటికీ యెదురుతిరుగుతుంది

నెగెటివిజమ్ యెక్కువ అని కనిబెట్టాడు. చండికా! చండీ! అని ముద్దుగా మార్దవంగా పిలుస్తాడు పనిబడినప్పుడు.

యెందుకూ? అంటూ భృకుటి ముడివేసి, యెదురుగావచ్చి నిలబడి రెండుచేతులు నడుమున పెట్టుకుంటుంది. రమా అని ఆమె అసలుపేరు రిజిష్టరయింది గూడానూ సర్టిపికేట్ మీదా అదే పేరు. చండిక అర్థం తలుపుకి తల ఆన్చి జోగుతున్నది చల్లనిగాలి ఉయలలోవున్నట్టున్నది బస్‌కుదుపు లాలిపాటలాగా పాటవినిపించింది.

యేమిజన్మం బేమిజీవనము! యీ మాయకాయం బేమి శాశ్వత యేమిసౌఖ్యమ్ము! యేమిజన్మం బేమిజీవన యేమి నా ప్రారబ్ధకర్మము స్వామి నన్నిటు చేసివిడిచేను.

చండిక కళ్లు విప్పిచూసింది. యెదురుగా ఒకమ్మాయి గుడ్డిదానిలాగా కళ్ళుతిప్పుతూ చేయిజాపి ఉన్నది చేతులో కాసిని నాణేలు బొటనవేలితో కదిలిస్తు చేయి ఆడిస్తున్నది, చిన్న అమ్మాయి చిన్న కర్రపట్టుకుని ఉన్నది రెండవ చివర గుడ్డిది యెడమచేతో పట్టుకుని ఉన్నది చింకితల. చింకిచొక్కా చింకి లంగా యెగబీలుస్తున్నది చిన్న అమ్మాయి.

రైల్లో ఉంటారే ముష్టివాళ్ళు యాత్రాస్పెషల్ బస్‌లో వుండరే అనుకుని పరిశీలనగా చూసిం చండిక అది ఫాన్సీడ్రెస్ అని వుహించింది. మాసిన జీన్సూ, చిరిగిన షర్టు చేతులు పైకి మడిచింది.

చిల్లరలేదు. అన్నది నవ్వుతూ యీ ఖైనోటున్నది. అది నా దారిబత్తేనికిచ్చాడు. అన్నది.

స్టూడెంట్‌లాగా వున్న మ్మాయి సరిగా నిలబడింది. ఫర వాలేదుమేడమ్. చిల్లర నేనిస్తాను టోనీతినెందుకేమైనా వేయచ్చు మరేదైనా యివ్వచ్చు నేను సినిమాలోచేరాలని యింటినించి పారిపోయివచ్చా ఆచేరట మెంత కష్టమో తెలిసింది. పిలక బట్టుకులాగేవాడు అందలేదు దిదొడ్డిదోవన వెళ్ళటము అసంభవ మైంది బాగా బాకింగ్ ఉండాలని తెలిసింది. ఇంటికెళ్ళా మంటే. డబ్బునహీ, ప్రేమనహీ. హెల్పునహీ ఐకాంట్‌గివ్ మై బస్ పేరు. ఇది నాచెల్లెలు. నాకే అలవాటు యేడుస్తు వెంట బడింది అని వచనగేయం పాడింది.

చండిక తన సంచీలోంచి పొట్లాలు తీసింది. మైసూరు బోండాలు రెండూ, పూరీలు రెండు కూర పెద్దదోసె వచ్చేదిపొట్లం ఒక ప్లాస్టిక్ సంచీలో వుంచి యిచ్చింది.

అలాకూచుని తినం ఇద్దరూ. మంచినీళ్ళుస్తా చాలా యిచ్చారే! మెడమ్! అన్నది పెద్దమ్మాయి ఫరవాలేదు. ఊరికే వచ్చిన వేగా అంటాడు యిప్పించిన వాడు. అవి సీపాటకిచ్చా తత్త్వాలు నేర్పువే? సినిమాపాటలు రావూ? అనడిగింది. ఆపిల్లలిద్దరూ యిరికిరికి కూచుని పొట్లాలు విప్పితినసాగారు. యెందుకునచ్చిందీ ఆపాటా? నాకలాపాడుకోవాలని వుంటుంది. నాకాపాట రాదు విషాదంగా నవ్వింది.

యెందుకని అదేపాడుకోవాలని వుంటుంది? ఇంకాచాల తత్త్వాలున్నాయి. ఫిల్మ్ సంగీతమున్నది.

పెద్ద కోరికలు. గొంతొమ్మ కోరికలూ లేక, సామాన్యమైన జీవితం గడుపుదామని అనుకునే దాన్ని ద్రౌపది చూడు సైం

రం|దిగా పన్నెండు నెలలు అజ్ఞావాసం గడిపేద్దామన్నున్నది కాని కీచకుడు వెంటబడ్డాడు పరిహారం బాగానే చెల్లించాడనుకో కానియిక్కడ కీచకుడు తాను బాగానేవుండి నన్ను వూబిలోకి దింపి మనస్తాపం కలిగించాడు చాలాపెద్ద ఆశేపెట్టాడు లాంగి పోయినా నిజం చూస్తేలొంగింది ఆశకే వాడిగ్గాదు. కథ అడ్డం తిరిగి గృహిణికైనా కాని గౌరవమర్యాదలు కోల్పోయినా వేడు కలూలేవు ముచ్చటలూ లేవు మురిపాలులేవు గాడినబడి బండి లాగుతున్నట్టున్నది. నన్ను అస్యహించుకున్నవారే గేలిచేసిన వారే, ద్వేషించినవారే అతిధీ అభ్యాగతులుగా దిగడుతారు. స్వాగతసత్కారాలు చేయాలి బ్రహ్మరథం పట్టాలి వాళ్లేమో వాళ్ల స్టేటస్, ఔదార్యం విశాలభావాలు, ధనాశలేక పోవటం వెల్లడించగానే అంతా గుర్తువచ్చి మనస్తాపం కలుగుతుంది అని ప్రకృతి కనబడేవేపుచూసింది,

దోసెతుంపి కూరముక్కతో తినిపిస్తున్నది చిన్నపిల్లచేత యెలా వెల్లడించారు అనడిగింది,

మేమందం తప్పలు కెలకమమ్మాయ్ మాకటువంటి పట్టింపూలూ లేవు నీమర్యాదగుర్తిస్తాం వచ్చిన పని అయిలదా లేదా చూసు కుంటాము గాని, నీకుల గోత్రాలు మాకెంకుకూ? తాను పూసా లేదేం, కాలికి గుర్తుగా మట్టెలులేవేం అని చూడం యెవరి పైరేటు బతుకు వారి వారి సొంతం, అని నవ్వింది చండిక కాని కళ్ళుతుడుచుకున్నది. మళ్లాచెప్పకెళ్లింది, నరికొందరు అతిధులు వస్తు నోటీసిస్తారు, దాన్ని పంపేయమని సూచన చేస్తారు. టైమ్ చాలక, ఉపాయం తట్టక, వూళ్లోపోయి పరి చితుల ఇంట్లోను వుంచి నేవచ్చి తీసికెళ్తాలే రావోకు అని చెప్పి

వెళ్తారు. మరికొంచెం స్టేటస్ డబ్బూగల వారు కొంచెంకల్చర్ చూసి, తగినంత టైమిస్తారు, అప్పుడు నన్ను యింట్లో లేకుండా ఊళ్లోలేకుండా నేర్పుగా పంపేస్తారు. ఇప్పుడదే జరిగింది. సౌకర్యాలన్నీ చేసి అడిగినవి కొనిస్తారు లోపమేమీ ఉండదు అట్టివారు హఠాత్తుగా ఉగడితే యేమీజరగనట్టు స్వాగతసత్కారాలెదుంకు చేయాలని బాధ అందుకని స్వామి నన్నిటుచేసివిడిచెను అని పాడుకోవాలనిపిస్తుంది. యెందుకు చేసినిడిచెను? అని అనుకుంటాను, వాటర్ బాటిల్ తీసి చల్లని మంచినీళ్ళు గ్లాసుల్లోపోసియిచ్చింది, వాళ్లిద్దరూ తాగాం అన్నీ సంచీలో పెట్టి బస్ ఆగినప్పుడు పారేద్దాం అన్నది పిల్లలతో

ఒక్కసారి యెదురు తిరిగి అలా యెందుకు చేస్తావని అడగలేదమ్మా యే! వెనకనించి ఒక ప్రౌఢస్త్రీలేచి చండిక బుజం మీద చెయ్యివేసి అడిగింది,

అడిగానండి అడిగితే, "అలామాట్లాడినా, ఇండీసెరిట్ గా బిహేవ్‌చేసినా, నీగౌరవతాపోదు. వారిగౌరవతారాదు, నీకల్చర్ నువ్వుకాపాడు కోవాలి" అనిమెట్టవేదాంతం చెప్పారండీ, అన్నా దామెవేవు చూస్తు, బాధపడకమ్మాయ్! కట్టుకున్న వాడూ అలాగేచేస్తాడు, ఆంతకంటె హీనంగాచూస్తాడు. జబర్దస్తీచేస్తాడు నేను అనుభవంమీదే చెవుతున్నా అవచ్చతాడూ అబంగారు బిళ్లలు రెండు శాస్త్రర్థం అంతే అవమానించేందుకు యింకా మార్గాలు కనిబెడతాడు, తనకునచ్చినవారిన తెచ్చి దానితో సఖ్యంగావుండి దాన్ని ప్లీజ్ చేయమంటాడు, హ్యూమర్ చేయాలిట అంటేయేమిటో తెలియలేదు,, నొప్పించరాదు అనేమో

నేనంత పెద్దచదువు చదివియేడవలేదు. అన్నదామె అలాగే నిలబడి

అదీ అయిపోయిందండి. అదీ రుచిచూపించాడు. ఆమె నన్నా కట్టుకుని వేడుకచేయండి వదారువేల గోసికల్ని కలెక్ష చేసినట్టున్నారు. వాడెవరో వైఫ్ ప్రెసిడెంట్ విదేశీయులతో మైత్రినెరవటానికిపోయి అందమైన స్త్రీని కలెక్షచేసి మైత్రినెరపి తెచ్చేవాడట అన్నానవ్వుతూ, నాకు దానిమీదలేదు. అన్నారు మనిషిమీదలేనిదే ఆమెబాహుబంధంలో యిరుక్కుంటారా? అన్నా నేనిరుక్కోలేదు చండికాప్రియా, అదే నాబెడ్మీద చేరి బాహుబంధం వేసింది నాదేంపోయిందీ అనుకున్నా అన్నారు తెలిగ్గా అది తావ్వా? అనడిగితే పకాపకనవ్వి కాదు చండికా, ఆడవాళ్లూ మగవాళ్లూ కొండశిలలల్లే ఒకళ్ళనొకళ్ళు చుట్టిమెలేసి చంపిమింగాలని చూస్తారు. అని పరుగెత్తి వెళ్లిపోయారు.

అధికారములేదు స్టేటస్సూలేదు, వచ్చిపోయోవారికి ఆదరసత్కారాలు చెల్లించటానికి ఆయన జీతమూచాలదు. యేమిజన్మం బేమిజీవన యేమి నాప్రారబ్ధకర్మము స్వామి నన్నిటు చేసివిడిచెను అనిపాడుకోవాలనిపిస్తుంది_ అంటున్న ది చండిక ఇంకాయిద్దరు ముగ్గురుస్త్రీలు లేచివచ్చి వంతపాడారు. నవ్వుతూనే తమ అనుభవాలు–చెప్పారు,

బస్ ఆగింది డ్రైవర్ దిగాడు టీ తాగిరావాలి సిగరెట్ తగలేయాలి మసాలాగారెలు తినాలి. బస్ తాళంచెవులు లాగి జేబులో వేసుకెళ్లాడు,

అమ్మాయీ చిన్నపిల్ల దిగారు పొట్టపారెసివచ్చారు

ఇక్కడమంచి ప్రకృతిదృశ్యాలున్నాయండీ. ఇక్కడ షూటింగ్ జరుగుతుంది మాయాగీట్ అంతా ముందే వచ్చి, డేరాల్లో మకాంవేస్తారు షూటింగ్ చూడచ్చు కాసేపు దిగిరండి మెషీన్‌ంల్లారాలి నేనూ మీవంటిదాన్నె తారకావాలనే ఆశవల్ల యిలా అయినాను ఇది నాకూతురే నాలుగోయేడు. మీరంతా గమనించలేదుగానీ బస్‌లో వీడియోఫిల్మ్‌తీశారు మాపాత్ర మీరు సహజంగా చేశారు. కట్టుకున్న వాడికంటె ఘనులైవారుంటారీ ఫీల్డులో వారితోనూ వేగాలి. సర్దుకుపోతూగెలుచుకురావాలి ఆడ దాని జీవితం యెక్కడైనా ఒకటే అతిసహజంగా నటించటం రావాలి నటన అంటే లేనీది వున్నట్టుచూపటం తక్కిన దంతా మాయే లాఘాదేవీలూ, లాభనష్టాలూ బేరీజు వేసుకోటం, రండి అని నవ్విదారి తీసింది తారపిల్ల అనుసరించింది,

ఇందాకటి ప్రౌఢ చండికభుజంమీద చెయ్యివేసి అన్నది, జుట్టుసగానికి సగం నెరిసినా ఒంకులజుట్టు ఎత్తైనతలకట్టు పెద్దకళ్ళు కాటుకపెట్టినట్టుంటాయి,

నన్నిచ్చినప్పుడిచ్చిన కట్నమంతా దేశసేవకూ వుద్యమ నడపటానికి వుపయోగిస్తే. నానగలన్నీ పార్టీసభ్యులకోసం ఖర్చుచేశారు అవచ్చిపోయె ఛత్రాజులకి వండించేదాన్ని పిల్లా పీచూకలగలేదు వదిలేసిపుట్టింటి వెళ్ళిదామా అనపించేది పిల్లల కోసం నోములు వ్రతాలు, మొక్కుబడులు, ప్రక్షిణలుకాక అప రేషన్లు మూడుసార్లు చేయించుకున్నా నలుసు కంటబడలేదు భారత్ నే మాసపత్రిక అన్నీమింగేసి కీర్తియిచ్చింది పోనీ మామగారు పెద్దయిల్లు నాపేరపెట్టారని గర్విస్తుంటే అగర్వము

తీసేశాడమ్మాయే వద్దంటే వినకుండా దత్తుచెసుకులి ఆపిల్లవాడికి పెళ్ళికూడా వేశాడు నాభర్త అన్నాగారూ వోయారు వదిన వున్నది ఆమెతమ్ముడి కొడుకును దత్తతచేసి మెడిసిస్‌లో వుంచారు పెళ్ళికూతురు గూడా వారివేపే నావేపుగాదు పత్రిక ఫస్ట్‌క్లాస్‌గా నడుపుతున్నారనీ, సంపాదకీయం బాగా వ్రాస్తున్నారని ఆమెరికానించి ఆహ్వానం వచ్చిందిట నాధర్మపతీ యింకో యిద్దరు ఆయనలాంటి వారే కలిసివెళ్లారు నేను యాత్రటికెట్ కొనుక్కున్నాను మళ్ళాయిటువంటి సదవకాశం చిక్కుతుందో చిక్కదో కోడలు యెటువంటిదో యేమి చేస్తుందో! యేమి జన్మం బేమిజీవనము ప్రారబ్ధకల్మము స్వామినన్నిటుచేసి విడిచెను దత్తపుత్రుడూ కోడలూ చండీఘుల్లో ఉన్నారు వారికి పిల్లావీచూ కలిగినా నాదగ్గరుంచరుట గొడ్రాలివట నేను పిల్లలపెంపకంచాతగాదుట అని అనుసరించింది,

అందరూ దిగివచ్చారు దూరంగా నిలబడి షూటింగ్ చుశారు ఆచిత్రం పేరు "యాత్రికులు"

డ్రైవర్ అరగంటికి వచ్చి చక్రంముందు కూచుని హారన్ కొట్టాడు.

కండక్టర్ పాలకడలి రావు యాత్రీకులను లెకిస్తూ తోలు కెళ్లాదు, సీట్లప్నీ నిండినయ్యాలేదా అని పరిశీలించితలుపు మూసి యీలవేశాడు.

యాత్రాలిన్ కదిలిపోయింది.

(•)-(•)